

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 16, జూలై 2025 పేజీలు - 8

### వన మహోత్సవం కింద

# మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తిచేయాలి

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్**



***నల్గొండ జిల్లా బ్యూరో***

నిర్దేశించిన సమయంలోగా వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఎంపీడీవోలకు సూచించారు. ప్రతి వారం నిర్వహించే వారాంతపు సమీక్షలో భాగంగా మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సోక్ పిట్ల నిర్మాణం పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ల పెంపకం, వనమహోత్సవం కింద గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం, నర్సరీలను చేపట్టడం, స్వచ్ఛభారత్ కింద పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, వర్మి కంపోస్ట్ తయారీ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశానికి గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఈ ఈ, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం

- నల్గొండలో ఫార్మసీ, లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరిక
- ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి సమీక్ష

***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***



నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని, వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు. హైదరాబాదులోని డా.బి.ఆర్.అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ, రిజిస్ట్రార్, పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని, ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్ననుందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసి, లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్, స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. డిగ్రీ, జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు హైస్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు, స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, సాంకేతిక, ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన, మహాత్మగాంధీ యూనివర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ..

## ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు..






కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని ధ ర్వేశిపురం స్టేజీ వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాని భక్తుల రద్దీ కొనసాగింది. అమ్మవారికి ఇష్టమైన రోజు మంగళవారం కావడంతో భక్తులు ఆలయానికి ఏకువ జామునే చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చనలు,అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ముందున్న పరుశరా ముని విగ్రహం వద్ద టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కోరిన కోరికలు నెరవేరాలని కోరుతూ వేప కొమ్మలకు ముడుపులు కట్టి మొక్కులు సమర్పించుకున్నారు. మరి కొంత మంది భక్తులు బోనాలతో వచ్చి దప్పుచప్పుళ్ల నడుమ బోనాలను ఊరేగింపుతో ఆలయ ప్రదక్షిణలు చేపట్టారు. బోనంను అమ్మవారకి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇదిలా ఉంటే భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి,సీనియర్ అస్టేంట్ నాగేశ్వరావు,జూనీయర్ అస్టేంట్‌లు రాజయ్య,ఉపేందర్‌రెడ్డి,అర్చక స్వాములు తదితరులు ఉన్నారు.

# సిఎం సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు

## ఎమ్మెల్యే మందుల సామెల్

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తిరుమలగిరిలో 14న నిర్వహించిన సిఎం రేవంత్‌రెడ్డి సభను గొప్పగా విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మిగతా 2లో



# సిఎం సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు

**(మొదటిపేజీ తరువాయి)**

మాట్లాడుతూ సిఎం సభకు మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారని సభను చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడ్డగూడూర్, నాగారం మండలాలకు ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేశారని చెప్పారు. దేవాదుల ప్రాజెక్టు ఫేజ్ ఆరు నుండి గోదావరి జలాలు తిరుమలగిరి, మాలిపురం, అనంతారం గ్రామాలకు సాగునీరు అందించేలా నిర్ణయం చేశారని తెలిపారు. బిఆర్ఎస్‌లో ఉన్న ఈ ప్రాంత నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని రేవంత్‌రెడ్డి కాలి ధూళికి కూడా వారు సరిపోరని విమర్శించారు. దొంగ నోట్ల కేసులో ఉన్న వాళ్లు కూడా ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. అడ్డగూడూర్ నుండి లక్ష్మీదేవికాల్వ బిక్కేరు వాగులో మూడున్నర కిలోమీటర్ల వరకు వాగులో రోడ్డు ఎందుకు వేశారో సమాధానం చెప్పాలన్నారు. ఇసుకను దోచుకపోవడానికి రోడ్డు వేశారని అన్నారు. పెండింగ్‌లో వదిలేసిన చెక్‌డ్యాంలను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించామని అన్నారు. 2001 నుండి 2014 వరకు టిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా, నాయకునిగా కొనసాగిన నాకు ద్రోహం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి టికెట్ ఇస్తే ఈ ప్రాంత ప్రజలు 52 వేల పై చిలుకు మెజార్టీతో గెలిపించాలని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోయి నీళ్లు వదిలితే ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నదని నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చిన అది బిఆర్ఎస్ పార్టీకి కాళ్లున్న గుడ్డి వాళ్ల లాగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా పేదలకు ఇల్లు ఇచ్చారని ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని అన్నారు. 200 యూనిట్లకు ఉచితంగా కరెంట్, సన్న బియ్యం, 500 రూపాయలకే గ్యాస్ అందిస్తున్నామని అన్నారు. ప్రజలు అభిమానంతో రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయడానికి వేలాదిగా వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించడానికి ముఖ్యమంత్రి చేత హామీ చేయించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్ల మంజూరుకు హామీ ఇచ్చిన కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సభకు వచ్చిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, కాంగ్రెస్ నాయకులకు, ప్రజలందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మండలశాఖ అధ్యక్షులు నరేష్, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, మూల అశోక్‌రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి సెంటర్లో పోషణ ట్రాకర్‌పోటో క్యాప్చర్





డిండి, మేజర్‌న్యూస్ ; డిండి మండల కేంద్రంలోని అంగన్‌వాడి సెంటర్లో మంగళవారం ఆ సంస్త సూపర్‌వైజర్ రెణుక డిండి సెకార్టర్‌లోని టిచర్లకు పోషణ ట్రాకర్ పోటో క్యాప్చర్‌పై ఆవగాహాన కార్యక్రమం నిర్వహించారు. గర్బినీలు, బాలింతలు, పిల్లలకు పోటో క్యాప్చర్ చేసి ప్రత్యక్షంగా చూయించారు.పోషణ ట్రాకర్ యాప్‌లో పోటో క్యాప్చర్‌అయిన లబ్దిదారులకు పుడ్ ఇవ్వబడునని , లేనిచో ఇవ్వడం జర్గదని తెలిపారు. అనంతరం గౌనకోల్ అంగన్‌వాడి కేంద్రంలో ఎంతో కాలంగా ఆయాగా పనిచేసి ఈ మద్యనే రిటైర్డ్ అయిన బుచ్చమ్మకు శాలువాతో సన్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్త జిల్లా కోఆర్డినేటర్‌అంతయ్య, అంగన్‌వాడి టిచర్లు అయాలు లభిద్దారులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రజాసేవకు ఆంకితమై అద్భుతమైన పౌర బాధ్యతలలో ‘సోలిపురం’ యువకుడు

**- గ్రామానికి సేవ చేయడమే తన లక్ష్యం**

**- నకేరికంటి మురళి కృష్ణ గౌడ్**



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామానికి సేవ చేయడమే తన లక్ష్యం అని మండలంలోని సోలిపురం గ్రామానికి చెందిన యువకుడు నకేరికంటి మురళి కృష్ణ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన తన సొంత ఖర్చులతో వర్షాల కారణంగా దెబ్బతిన్న సోలిపురం నుండి బోడంగపర్తి వెళ్ళు రోడ్డుకు మట్టిని పోయించి చదును చేయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఇట్టి రోడ్డును బాగు చేయాలని అధికారులను కోరినప్పటికీ స్పందన రాకపోవడంతో గ్రామానికి చెందిన నకేరికంటి మురళి కృష్ణ గౌడ్ సొంత ఖర్చులతో మరమ్మతులు చేపట్టి మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన తక్షణ అవసరాన్ని తీరుస్తున్నాడనీ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులకు అవసరమైన పనులను చేస్తూ ప్రజాసేవకు ఆంకితమై అద్భుతమైన పౌర బాధ్యతలను ప్రదర్శించడం నిజంగా అదృష్టం అని కొనియాడుతున్నారు. వర్షాల కారణంగా పూర్తిగా అస్తవ్యస్తంగా తయారు అయి అటువైపు వెళ్ళు రైతులు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలుసుకొని గుంతలు పూడ్చడం, రోడ్లను చదును చేయడం చేయించారని పేర్కొన్నారు. అదేవిదంగా గతంలో సోలిపురం నుండి శిర్దపెల్లి మార్గం పూర్తిగా సర్కార్ చెట్లతో (కంప చెట్లు) మూసుకుపోగా వాటిని జిసిబి సహాయంతో తొలగించి రోడ్డు చదును చేయించాడనీ తెలుపుతున్నారు.గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టి గ్రామ ప్రజల ప్రశంసలు పొందుతుండటం అభినందనీయం అని అంటున్నారు.

# హెచ్ఐవి బారినపడకుండా ప్రజలందరూ అవగాహన కల్గి ఉండాలి

**డాక్టర్ భవాని**




చివ్వెంల, మేజర్‌న్యూస్ : హెచ్ఐవి బారినపడకుండా ప్రజలందరూ అవగాహన కల్గి ఉండాలని పిహెచ్ వైద్యాధికారిని డాక్టర్ భవాని తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మున్యానాయక్ తండ గ్రామ ప్రజలకు అడ్వకేసి సెన్సిటైజేషన్ సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాము చేస్తున్న కార్యక్రమాలకు అందర్నీ సహకరించాలని కోరారు. అనంతరం సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ నరేష్ మాట్లాడుతూ ఎయిడ్స్ అండ్ హెపటైటిస్ బి హెపటైటిస్ సి సిపిలిస్ టీవి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఎంపిఓ దయాకర్, ఐసిడిసి సూపర్‌వైజర్ సునీత, పంచాయితీ కార్యదర్శి సునీత, గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి పాండు, డిఎస్ఆర్‌సి కౌన్సిలర్ రాజన్, డాక్టర్ శశాంక్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఎస్ టిఏఎన్జిఓ రామచంద్రయ్య, ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# చర్లగూడెం ప్రాజెక్టు వద్ద భూనిర్వాసితుల ఆందోళన



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : శివన్నగూడ ప్రాజెక్టులో ముప్పున గురవుతున్న చర్లగూడ గ్రామానికి చెందిన ముంపు బాధితులు గత రెండు రోజులుగా ప్రాజెక్టుల పనులను అడ్డుకొని ప్రాజెక్టు ఆఫీస్ ముందు ఆందోళన నిర్వహిస్తున్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించడం లేదని ప్రాజెక్టు వాహనాలను అడ్డుకొని ఆందోళన చేస్తున్నడంతో విషయం తెలుసుకున్న ఆర్డీవో శ్రీదేవి, తాసిల్దార్ శ్రీనివాసులు ప్రాజెక్టు దగ్గరకు వెళ్లి భూనిర్వాసితులతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్న తర్వాత చింతపల్లి మండలం వర్కల గ్రామంలో సర్వేనెంబర్ 175 లో 35 ఎకరాల భూమిని దేవరకొండ ఆర్డిఓ గుర్తించినట్లు తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు భూ నిర్వాసితులకు సూచించారు. ఈనెల 19వ తారీఖున సబ్ డివిజన్ పూర్తి చేసి భూసేకరణ కొరకు కలెక్టర్ దగ్గరికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు ఆయన భూ నిర్వాసితులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు నాయక్, డిఈ కాసిం, నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు కృష్ణారెడ్డి, బాలరాజు, భూ నిర్వాసితులు తదితరులు ఉన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన సిఎం సహాయధి చెక్కులను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారికి ఆపద సమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి పథకం పేదలకు వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లంశెట్ల లచ్చయ్య, పెరుగు నాగరాజు,సిద్ధపంగ ఆర్కె, భార్గవ్‌సైదులు, పెండెం హరిబాబు, వల్లంశెట్ల వెంకటేశ్వరరావు, సిద్ధపంగ సోమయ్య, కోడిరెక్క పవన్, సిరికొండ రామకృష్ణ,కోడి సైదులు, కందుల రవి, ఒగ్గు సైదులు,శ్రీను,కృష్ణచారి పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు కృషి

**- జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి**



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పిఆర్టియు టీఎస్ సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని భక్తలాపురం, గాజుల మల్కాపురం, లింగాల, అనాజిపురం, మోడల్ స్కూల్, కేజీబీవీ, పెన్ పహాడ్ తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంధ్యల వినోద్, నల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయ సమస్యల సాధనలో పిఆర్టియు సంఘం ముందు ఉంటుందని, బదిలీలకు ప్రమోషన్లకు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించడంలో సంఘం తనదైన ముద్ర వేసి ప్రభుత్వాన్ని ఒప్పించిందని, పెన్ పహాడ్ మండల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పి ఆర్టియులో సభ్యులుగా నమోదయి సంఘాన్ని బలోపేతం చేయవలసిందిగా కోరారు. రాబోయే కాలంలో ఈ హెచ్ ఎస్ విధానాన్ని నూతన పద్ధతిలో తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కేజీబీవీ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి లబ్ధి చేకూర్చాలని కోరారు. మండల అధ్యక్షులు సంధ్యాల వినోద్ గారు మాట్లాడుతూ పిఆర్‌టియులో సభ్యత్వం ఒక వరమని పిఆర్‌టియు సంఘానికి మండలం నుంచి అధిక మొత్తంలో సభ్యత్వం అందించి జిల్లాలో పెన్ పహాడ్ మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఎంఇఓ నకరికంటి రవి, మాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు కందుకూరి శివ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాసులు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ నెమ్మని వెంకటేశ్వర్లు, తన్నీరు ప్రమీల, యరగాని లింగయ్య, మేకల రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచురి కృష్ణయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొమ్మిడి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగయ్య, ఉపాధ్యాయులు శ్రీపాద ఉపేందర్, మహబూబ్ అలీ, వెంకటేశ్వర్లు, హనుమంతు, దనేశ్వర రావు, సంఘ బాధ్యులు పాల్గొని సభ్యత్వాలను అందించారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మంగళవారం సైదాపురం గ్రామానికి చెందిన పల్లెపాటి శివ (25) వృత్తి : గార్డెన్ సూపర్వైజర్, వైటిడిఏ (కాంట్రాక్ట్ బేసిస్) అను వ్యక్తి అప్పుల బాధతో తన ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకుని చనిపోయినాడు. ఇట్టి విషయంలో మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనది.

# ఆర్థిక సహాయం అందజేత



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన ఇటికాల సైదమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ సూర్యాపేటలోని స్వాతి హాస్పిటల్ లో చికిత్సపొందుతున్న విషయాన్ని యువసేన సభ్యులు హైదరాబాద్‌లో ఉన్న రాజేష్ ముదిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి తక్షణ సహాయం గా రూ.5000 యువసేన సభ్యులతో పంపడం జరిగింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇటికాల రాజేష్, లోడంగి విజయ్ యాదవ్, గంగారపు సతీష్‌లి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రాజేషన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధమే హత్యకు కారణం

**– డీసీపీ అక్షాంశ్ యాదవ్**



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఈ నెల 13న కాటేపల్లి గ్రామ శివారులో జరిగిన వస్తువుల స్వామి(38) హత్య కేసును చేధించిన పోలీసులు. మృతుడు స్వామి హత్యలో నిందితులు గుంటి సాయి కుమార్, భార్య వస్తువుల స్వాతి, బావమరిది పొట్టెపాక మహేష్‌ల అరెస్ట్ చేసిన యాదగిరిగుట్ట పోలీసులు మరో వ్యక్తి పరారీ. వారి నుండి 4 మొబైల్ ఫోన్లు, ఒక హోండా షైన్ బైక్ స్వాదీనం. అక్రమ సంబంధాలే స్వామి హత్యకు కారణం. బామ్మర్ది మహేష్ భార్యతో స్వామికి అక్రమ సంబంధం నేపథ్యంలో నిలదీసిన స్వాతికి వేధింపులు, పగ పెంచుకున్న మహేష్, అదే క్రమంలో స్వామి భార్య స్వాతికి సాయికుమార్‌తో అక్రమ సంబంధం. స్వామి అడ్డును తొలగించేందుకు హత్యకు స్కెచ్ వేసిన భార్య స్వాతి, బామ్మర్ది మహేష్, స్వాతి ప్రియుడు సాయికుమార్. ఈ నెల 13న రాత్రి స్వామి, అతడి స్నేహితుడు వీరబాబు బైక్ పై ఆత్మకూర్ మండలం పల్లెర్లకు వెళ్తుండగా ఫోన్‌లో ఫాలో అప్ చేస్తూ మహేష్, సాయి కుమార్‌లకు సమాచారమిచ్చిన స్వాతి. అద్దె కారుతో వెంబడించి రాయగిరి-మోత్కూర్ రోడ్డులో కాటేపల్లి శివారులో కారుతో ఢీకొట్టి హత్య చేసిన నిందితులు. యాక్సిడెంట్‌గా మార్చారు. పోలీసులు దర్యాప్తు చేయగా భార్యను విచారించగా అక్రమ సంబంధాలు కారణమని పోలీసులు తేల్చారు. నిందితులను అదుపులో తీసుకొని కోర్టులో రిమాండ్ చేశారు.

# డెంగ్యూమలేరియా వ్యాధులపై ప్రజలకు అవగాహన




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వందరోజుల ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డులోని చర్చి ఏరియా నందు డెంగ్యూ, మలేరియా వ్యాధులపై మున్సిపల్ అధికారులు ర్యాలీ నిర్వహించి వార్డు ప్రజలకు అవగాహ కల్పించారు. అదే విధంగా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు.అభ్యాస్ స్కూల్ నందు తడిపొడి చెత్త వేరు చేయు విధానం, కంపోస్టు తయారీ విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మున్సిపాలిటి పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ పరిశీలించి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో కార్యాలయ,వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది మెప్మా ఆర్పీలు, ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

# పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావులు అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సిఎం సహాయ నిధి నుండి వల్లపుదాసు రాజేష్ లబ్ధిదారుడికి మంజూరైన రూ.60 వేల చెక్కును వారు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడి ఉపేందర్,కోలపూడి యోహాన్, యడవల్లి వీరబాబు,కస్తాల సైదులు, ముస్తఫా, దిల్, ఉద్దండు, గణేష్ పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి మాటలు అభద్రతా భావానికి నిదర్శనం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః తుంగుతుర్తి సభలో సిఎం రేవంత్‌రెడ్డి మాజీ సిఎం కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి గురించి మాట్లాడిన మాటలు ఆయనలో పెరిగిపోతున్న అసహనానికి, అభద్రత భావానికి నిదర్శనమని మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అమరవరం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో సీమాంధ్ర నాయకుల వంచన చేరి విద్యార్థి ఉద్యమకారులపై తుపాకి ఎక్కుపెట్టిన రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కేసీఆర్ త్యాగంతో వచ్చిన తెలంగాణలో అనుకోకుండా వచ్చిన సిఎం పదవిలో కూర్చున్నాడని ఎద్దేవా చేశారు. 2014 కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నులు ఉంటే 2014 తరువాత 272 టన్నులకు చేరిందంటే అది కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వలనే సాధ్యమైందన్నారు. సాగు,తాగునీటికి ఎన్నో కష్టాలు పడ్డ తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలు, కోదాడ నియోజకవర్గంలోని కొన్ని మండలాలకు గోదావరి నీళ్లు తీసుకవచ్చి ఇక్కడి భూములను సస్యశ్యామలం చేయడమే కాక ఉమ్మడి నల్లగొండ జిల్లాను ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలిపిన ఘనత మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. సూర్యాపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడమే కాక మెడికల్ కళాశాలను, కలెక్టర్ కార్యాలయాన్ని, ఎస్పీ ఆఫీసును, సూర్యాపేట పట్టణాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేసింది మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్‌నభీ, మాజీ సర్పంచ్‌లు గుజ్జుల సుజాతఅంజిరెడ్డి, పత్తిపాటి రమ్యనాగరాజు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, ఉస్తేల చిన్నలింగారెడ్డి పాల్గొన్నారు.

# ఇప్పటికీ బ్రిటిష్ వారు చేసిన జనాభా లెక్కలే

**- ఏశాలఅశోక్**

భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ అసెంబ్లీలో చేసిన బిసి రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ 9 లో చేర్చాలని ,బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్లెం కృష్ణ, ఏశాల అశోకులు మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వారు 1931 సంవత్సరంలో చేసిన కుల జన గణన తప్ప స్వాతంత్ర అనంతరం ఇప్పటివరకు ఏ ప్రభుత్వము కులగనన చేపట్టలేదని కేవలం జనాభా లెక్కల తీస్తున్నారని ,చివరగా 2011 సంవత్సరంలో చేపట్టిన జనాభా లెక్కలు తప్ప 2021 సంవత్సరంలో చేపట్టిన జనాభా లెక్కలు కూడా కరోనా వలన వాయిదా పడడం జరిగింది 2014 ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ ఇచ్చిన హామీలలో అధికారంలో వస్తే దేశంలో జనాభా లెక్కలతో పాటు కులగణన చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. దేశవ్యాప్తంగా వస్తున్న సామాజిక ఉద్యమాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కులగణన చేపడతామని జూన్ 4 2025 ప్రకటించింది వెంటనే కేంద్ర ప్రభుత్వం కుల జనగణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.తెలంగాణ అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిది లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరంలో అగ్రవర్ణాల పేదల కోసం అంటూ 103 వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి బిల్లు తెచ్చి రిజర్వేషన్ అమలు చేస్తున్న విధంగా 2025 సంవత్సరంలో కుల జనగణన చేసి తమాషా ప్రకారంగా బీసీలకు 50 శాతం పైగా గా విద్యా ఉద్యోగ చట్టసభలలో రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా కమిషన్ ఏర్పాటు చేయాలి. బీసీలకు కేంద్ర క్యాబినెట్లో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి 20 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద బీసీలకు దళితులకు పక్కా ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలి .ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి విద్య అక్కు చట్ట ప్రకారం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి తేవాలి కార్పొరేటు కళాశాలలు యూనివర్సిటీలలో కళాశాలలు వీరందరికీ వీరందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ఫీజులు చెల్లించి విధంగా పార్లమెంటు సమావేశాలలో చట్ట సవరణ చేయాలి. బిసిల ఆర్థిక అభివృద్ధికి చేతివృత్తుల వారికి చిన్న మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పడానికి చిరు మధ్యతరహా వ్యాపారాలకు ఐదు లక్షల నుండి కోటి రూపాయల వరకు 50 శాతం సబ్సిడీలతో కూడిన రుణాలు మంజూరు చేయాలి ఎందుకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వమే గ్యారెంటీ ఉండాలి. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు కస్తూరి బిక్షపతి, జల్ది రాములు, సోమన, సబిత, పుట్ట రమేష్ ,అనమైన వెంకటేష్, చింతల పెంటయ్య, చొప్పరి సత్తయ్య, కళ్లెం కృష్ణ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు ఏశాలఅశోక్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# బుద్ధునితో నా ప్రయాణం నాటకం ప్రదర్శన





నల్గొండ, మేజర్‌న్యూస్ : బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నల్లగొండ పట్టణంలోని అలకాపురి కాలనీలో గల కోటిరెడ్డి ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారంగా " బుద్ధునితో నా ప్రయాణం" అనే నాటికను ప్రదర్శించారు. ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు పరంధాములు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంకు హరి, నామ వెంకటేశ్వర్లు పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ మండల ఆంజనేయులు, కన్వీనర్ నూనె విష్ణు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త నగేష్, కోశాధికారి గోలి మల్లేశం సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు

**భువనగిరి జిల్లా బ్యూరో**



జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# క్రీడాకారులు వదంతులను నమ్మవద్దు

కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు నూతనంగా కమిటీని ఎన్నుకున్నట్లు వస్తున్న వదంతులను క్రీడాకారులు నమ్మవద్దని రాష్ట్ర కబడ్డీ క్రీడాకారుడు షేక్ బాగ్దాద్ తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సూర్యపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు అధ్యక్ష, కార్యదర్శి నియామకాల కు సంబంధించి రాష్ట్ర అసోసియేషన్ నుంచి ఎటువంటి అధికారిక నియామక ఉత్తర్వులు రాకుండానే జిల్లాకు చెందిన పలువురు నియామకం అయినట్లు ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకోవడంతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరు కూడా వారి యొక్క తప్పుడు ప్రచారాలకు వాడుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు అయోమయానికి గురవుతున్నారని ఇటీవల తాము రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నాయకులని, జాతీయ కబడ్డీ క్రీడాకారులు కలవగా వారు మాట్లాడుతూ తాము సూర్యాపేట జిల్లాకు సంబంధించి ఎటువంటి అధ్యక్ష, కార్యదర్శులు నియామకలకు అధికారిక నియామక ఉత్తర్వులు ఎవరికి జారీ చేయలేదని ఎవరైతే అధ్యక్ష కార్యదర్శులుగా చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారో వారి నియామకాలు చెల్లవని, క్రీడాకారులు ఎటువంటి అయోమయానికి, అపోహలకు గురిగావద్దని తెలిపారని అన్నారు.ఈ నియామకాల గురించి ఆరా తీసిన క్రీడాకారులను కొంతమంది వ్యక్తులు ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులకు గురి చేస్తున్నారని క్రీడాకారులు తెలిపారు.

# మాయ మాటలతో కాలయాపన చేస్తున్న ఎంపీ

## – ఊట్కూరి అశోక్ గౌడ్

**భువనగిరి జిల్లా బ్యూరో**



భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య నాయకులు మసుకుంటా పరిధిలోని ఎంఎంటీఎస్ రైల్వే పనులను పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఘట్కేసరు నుండి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ రైల్వే లైన్ పనులకు టెండర్ వేసిన వారు పనులు ప్రారంభం అయినప్పటి, ఇక్కడ ఉన్న ఎంపీ నిద్ర మత్తులో ఉన్నారు అని ,ఇప్పటికి మాయమాటలు చెప్తున్నాడు అన్నారు, ప్రాజెక్టు కు కావలిసిన నిధులు విడుదల కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు, కానీ రాష్ట్ర ప్రభుత్వం రైల్వే కి కావలిసిన భూమిని స్వాధీనం చేసుకోకుండా ఆలస్యం చేస్తుంది అని అన్నారు , భూమి కోల్పోయిన వారికి నష్ట పరిహారం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు,, కేంద్ర ప్రభుత్వం నిధుల తో మన పార్లమెంట్ అభివృద్ధి జరుగుతుంది కానీ మీరు మాత్రం కేంద్ర ప్రభుత్వం మీద నిందలు వేస్తూ కాలయాపన చేస్తున్నారు ,ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ సహకారంతో మన పార్లమెంట్ అభివృద్ధికి మీరు కూడా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా నాయకులు, జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి,కాదురీ అచ్చయ్య, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, మహమూద్, పట్టణ నాయకులు రత్నపురం శ్రీశైలం , కొల్లోజు శ్రవణ్ కుమార్, మంగు నర్సింహా రావు, కనుకుంట్ల రమేష్, ఎదుగాని సంతోష్, భువనగిరి సిద్ధు, రావుల సంతోష్, అంకరాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలోని లోయల స్కూల్ లో 2007 – 2008 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు తమ సొంత డబ్బులతో, చిట్యాల మండలంలోని వనిపాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు, చిట్యాల మున్సిపల్ పరిధిలో ఉర్దూ మీడియం పాఠశాలలో 20 మంది విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కూల్ బ్యాగులు విద్యార్థులకు పంపిణీ చేసినందుకు చాలా సంతోషకరమని అభినందించారు. విద్యార్థులు కూడా అంకితభావంతో చదువుకొని తమ తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన వారు సయ్యద్ ఇమ్రాన్, ఏనుగు రామకృష్ణారెడ్డి, బోయ సురేష్, బొప్పని లవ కుమార్, యాస రాజశేఖర్ రెడ్డి, మిడిదొడ్డి కరుణాకర్, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అధ్యక్షుడిగా జిట్ట స్వామి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులుగా జిట్ట స్వామి, ఉపాధ్యక్షులుగా గంగారపు గణేష్ ఎన్నికైనారు.చిట్యాల లో మంగళవారం జరిగిన ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం జరిపి, నూతన కార్యవర్గంను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారానికి శాయ శక్తులా కృషి చేస్తామని తెలిపారు. యూనియన్ మాజీ అధ్యక్షులు కుక్కల ముత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గండమల్ల శంకర్,మునుకుంట్ల శ్రీను,జిట్ట సైదులు,చింత సురేష్, మహేష్,బరాల వెంకన్న, ఆగు అశోక్, ఐతరాజు గోపాలు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, వసతి గృహాలు పాఠశాలల్లో

# విద్యార్థులకు అందించే భోజనం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుర్రంపోడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్, పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో గణితం పై ప్రశ్నలను అడిగి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అందించే భోజనం పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. భోజనం,పారిశుధ్య లోపం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భోజనం, పారిశుధ్యం ఈ రెండు అంశాలపై పూర్తి శ్రద్ధ నిబద్ధతతో పనిచేయాలని, వంట గదులు, డైనింగ్‌తో పాటు, పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం భవిత కేంద్రాలకు సరఫరా చేసిన ఆట వస్తువులు ,ఇతర సామాగ్రిని పరిశీలించి సంబంధిత స్టాక్ రిజిస్టర్ లో కేంద్రం ఇన్చార్జిగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి పై వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. భూ భారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. దేవరకొండ ఆర్‌డిఓ రమణారెడ్డి, గుర్రంపోడు మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి ,డీఈఓ బిక్షపతి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ యాదగిరి,డి ఈ పరమేష్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేక అధికారి విజయశ్రీ, ఇతర అధికారులు ఉన్నారు.







# జగదీష్ రెడ్డి పై సీఎం చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## తుంగతుర్తి అభివృద్ధి పై చర్చకు సిద్ధం

### భువనగిరి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలంలో రేషన్ కార్డుల పంపిణి ప్రారంభోత్సవం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో10 సంవత్సరాల బిఆర్ఎస్ అభివృద్ధి, 20 నెలల కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలంటే సవాల్ విసిరారు. నిన్న జరిగిన సభకు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని నియోజకవర్గానికి నీధుల వరషం కురిపిస్తారని స్థానిక ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తే తుంగతుర్తి నియోజవర్గానికి మొండిజేయ్యి చూపించాడని ఆరోపించారు. సీఎం ప్రసంగంలో పసలేదని పూర్తిగా కెసిఆర్, జగదీశ్వర్ రెడ్డిని విమరిశించడమే లక్ష్యంగా ప్రసంగిచారని ఆరోపించారు. గత 10సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆరు సంవత్సరాలు కాలేశ్వరం నీళ్లతో నియోజకవర్గంలోని ప్రతి ఏకరాకు నీళ్లు ఇచ్చిన ఘనత జగదీష్ రెడ్డి ,గాదరి కిషోర్ లతోనే సాధ్యమైందని అన్నారు.రైతులకు ఉచిత స్వచ్ఛమైన కరెంటు, రైతు బంధు ఇలాంటి పథకాలు ఇచ్చి రైతును రాజుగా చేశారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా రైతులు తీవ్ర ఇబ్బందులతో గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే రైతులను కాటేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతు భరోసా ఇస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసినాక ఈ పథకాలను పూర్తిగా బంద్ చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో 420 హామీలు 6 గ్యారెంటీలు ఇస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. మూడేళ్ల తర్వాత బిఆర్ఎస్ పాలన రావడం ఖాయమని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ సిఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. సంవత్సర కాలంలో ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని అన్నారు. కెసిఆర్ పుణ్యాన ఎమ్మెల్యే కిషోర్, జగదీశ్వర్‌రెడ్డిల సహకారంతో ఎస్సారెస్పీ కాలువలో నీళ్లు నింపి సస్యశ్యామలంగా పంటలు పండాయని అన్నారు. రైతు రుణమాఫీపై సిఎం రేవంత్‌రెడ్డి గ్రామానికి వెళ్దామా, నాగేశ్వరరావు, ఉత్తమ్ గ్రామాలకు వెళ్దామా, స్థానిక ఎమ్మెల్యే ధర్మారం గ్రామానికి వెళ్దామా ఏ గ్రామంలోనైనా రుణమాఫీ పూర్తిగా జరిగిందని నిరూపించగలరా అని ప్రశ్నించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పాలని అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిఎం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పాలన సాగించాలని అన్నారు. సిఎం నిద్రలో కెసిఆర్‌ను తలుచుకుంటూ భయపడుతున్నాడని సిఎం పదవి పోతుందని అభద్రతభావంతో ఉన్నారని ఆరోపించారు. బిఆర్ఎస్‌తో సిఎం సీటుకు గండం ఉండదని అది కేవలం కాంగ్రెస్ నాయకులతోనే సిఎం సీటుకు గండం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు గండి కొడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి పాలన ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఉమ్మడి నల్లలొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో జగదీష్‌రెడ్డి ఒక్కడే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు అందరిని ఓడించగల సత్తా ఉన్న నాయకుడని అన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు ఎవరైనా తుంగతుర్తి అభివృద్ధిపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుగంధర్‌రావు, రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ రజాక్, మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సీతయ్య, శోభన్‌బాబు, సతీష్, బాబు పాల్గొన్నారు.

### తీదేడు వెంకట సముద్రం చెరువు వచ్చే ఫ్లీడర్ చానల్‌ను

# మరమత్తులు సొంత ఖర్చులతో చేయిస్తున్న గ్రామ ప్రజలు



## - ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వంచే నిధులు మంజూరు చేయించి మరమత్తులు చేయించాలి

## - సిమర్ల పర్వతాలు యాదవ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తీదేడు వెంకట సముద్రం చెరువుకు చింతపల్లి చెరువు నుండి నీరు వచ్చే ఫ్లీడర్ చానల్(కాలువ)ను జెసిబి తో గ్రామ రైతులందరం కలిసి స్వంత ఖర్చులతో మరమత్తులను చేయించు కుంటున్నామని శివర్ల. పర్వతాలు, గ్రామ ప్రజలు అన్నారు. చింతపల్లి చెరువు నుండి తీదేడు గ్రామానికి కాలువ ద్వారా వచ్చే కాలువలో చెట్లు రాల్లు ఉండి మా వెంకట సముద్రం చెరువుకు నీరు రాకుండా అడ్డుగా ఉన్నాయని అన్నారు. సంబదిత నీటి పారుదల అధికారులు స్పందించి కాలువ మరమత్తులకు సహాకరించి రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శివర్ల. పర్వతాలు, తిరుమణి. పాపయ్య, రాశిక పాండయ్య, మెరిక శంకర్, గొడుగు సత్తయ్య, మర్ల మల్లయ్య, కొత్తగొల్ల మల్లయ్య, బొడ్డు బిక్షం, రాశిక గోవర్ధన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు కస్తూరిబా గాంధీ స్కూల్ ఆవరణలో వన మహోత్సవం



చండూరు, మేజర్‌న్యూస్ : "వనమహోత్సవములో" భాగంగా మంగళవారం మున్సిపాలిటీలో కస్తూరి భా గాంధీ స్కూల్ ఆవరణలో విద్యార్థినిలు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమములలో కస్తూరి భా గాంధీ స్కూల్ అధ్యాపకులు, వార్డ్ ఆఫీసర్స్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, బిల్ కల్లెక్టర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పింగల్ అన్న సేవాదల్ నిత్యవసర సరుకులు అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్ః బీబీనగర్ పట్టణకేంద్రలో నిరుపేద కుటుంబానికి చెందిన నల్ల పండు తల్లి నల్ల మైసమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న పింగల్ అన్న సేవాదల్ సభ్యులు నిరుపేద కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రంఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి మోయిన్,ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహారెడ్డి, సభ్యులు ఎలుగల నరేందర్,కాసుల అజయ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోమహమ్మదాపురం ప్రాథమిక పాఠశాలలో ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీరామ్ వెంకట్ అధ్యక్షతన స్కూల్ పిల్లలకి స్కూల్ బ్యాగ్స్ నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకి ఉపాధ్యాయులు మంచి ప్రమాణాలతో విద్యను అందించినట్లయితే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పిల్లలను తీర్చిదిద్దవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి సత్యం, సలిగంటి నాగయ్య, సముద్రాల శ్రీనివాస్, శ్రీరామ్ శ్రీనివాస్, బిట్టు వెంకన్న, భూక్య సందీప్, సముద్రాల పవన్, మామిడి కరుణాకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సూర్య



# పేదల పాలిటి దేవుడు ఉత్తమన్న



వీరిద్దరి ఆలోచనలు ఎప్పుడూ అభివృద్ధి కోసమే

**- మొన్న సన్న బియ్యం, నేడు రేషన్ కార్డుల పంపిణీ పట్ల ప్రజల హర్షం**

**- ప్రతి ఇంట ఉత్తమ్ అన్న పేరు తలుచుకొని కడుపునిండా తింటున్న పేద ప్రజలు**

**- కొత్త రేషన్ కార్డుల పంపిణీ తో పేద ప్రజలలో హర్షాతిరేకాలు**

కోదాడ, మేజర్‌న్యూస్ : దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు కడుపునిండా తినేందుకు ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంతోపాటు గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం ఇవ్వలేనటువంటి రేషన్ కార్డుల పంపిణీ, అభివృద్ధి ప్రదాత భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన ఆలోచనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రివర్గం ఆమోదముద్రతో నేడు రాష్ట్రంలో ప్రతి పేద వాడి ఇంటిలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీతో, సన్న బియ్యంతో కడుపునిండా అన్నం తింటున్నామని కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలోని పేద ప్రజలతోపాటు ఇటీవల సూర్యపేట జిల్లా తుంగతుర్తిలో జరిగిన సభలో అనేకమంది పేదలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో రేషన్ బియ్యం 80 శాతం బ్లాక్ మార్కెట్‌కు తరలిపోయేయని, ఉత్తమ్ ఆలోచనతో వచ్చిన సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా ప్రజలు కడుపునిండా తింటున్నామని పలువురు గుండె మీద చేయి వేసుకొని చెప్తున్నారు. తాను తీసుకున్న రెండు శాఖలను చాలెంజ్ గా తీసుకొని పనిచేస్తున్న ఉత్తమ్ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెరిగిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒకపక్క పేద ప్రజల కోసం అహర్నిశలు ఆలోచన చేస్తూనే, మరో ముఖ్యమైన శాఖ నీటిపారుదల శాఖకు సంబంధించి ఆంధ్ర రాష్ట్రంలో అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులపై నిరంతరం కేంద్రానికి ఫిర్యాదులు చేస్తూ, అలుపెరుగని పోరాట యోధుడిగా తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరగకుండా మంత్రి ఉత్తమ్ పోరాటం చేయటాన్ని ప్రజలు హర్షిస్తున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో నిజాయితీ, నిబద్ధత ఉన్న మంత్రిగా బాధ్యతగా రెండు బలమైన శాఖలు నిర్వహిస్తూనే, తాను సొంత బిడ్డల్లా చూసుకుంటున్న హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల ప్రజల అవసరాలకు కావలసిన అభివృద్ధిని వేల కోట్లతో జరిపిస్తూ రోజుకు 18 గంటలు పనిచేస్తూ నిరంతరం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాడని ప్రజలు చెప్పుకోవడం, చర్చించుకోవడం విశేషం. ముఖ్యంగా రెండు నియోజకవర్గాల్లో జరుగుతున్న రహదారుల అభివృద్ధి, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మరింత వేగంగా జరుగుతున్నాయి. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కోదాడ నియోజకవర్గాన్ని 18 నెలల్లోనే సుమారు 2,000 కోట్లతో అభివృద్ధి పనులు జరిపిస్తున్నారు అంటే మంత్రి ఉత్తమ్ కృషికి, పట్టుదలకు నిదర్శనం అని ప్రజలు ఆ ఇద్దరి దంపతులకు జేజేలు పలుకుతున్నారు. ప్రభుత్వంలో నెంబర్ టూ గా ఉన్న మంత్రి ఉత్తమ్ రాబోయే మూడు సంవత్సరాలలో రాష్ట్రంతో పాటు రెండు నియోజకవర్గాలను ఊహకందని విధంగా అభివృద్ధి జరుపుతాడని ప్రజలు విశ్వసనీయత వ్యక్తపరుస్తున్నారు. కోదాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మావతమ్మ కోరుకున్న అభివృద్ధి జరగడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే అధికారం





**- భాజపాకు అన్ని వర్గాలు మతాలు అండగా ఉండాలి**

**- నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళటమే నాయకత్వ లక్షణం**

**- దూకుడుగా వ్యవహరించడం అంటే బూతులు వల్లె వెయ్యటం కాదు**

**- ప్రతిపక్షాలు ప్రత్యర్థులే కానీ శత్రువులు కారు**

**- సొంత గడ్డపై మమకారంతోనే**

**సూర్యాపేట జిల్లాలో తొలి పర్యటనకు వచ్చా**

**- తొలిసారిగా సొంత జిల్లాకు వచ్చిన**

**రాంచందర్రావుకు ఘనమైన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు.**

కోదాడ, మేజర్‌న్యూస్ : 2014 నుంచి భారతదేశ ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ విద్య, వైద్య రక్షణ ఆర్థిక సాంకేతిక రంగాలలో రికార్డు స్థాయిలో అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని, మోడీపై నమ్మకంతో రాష్ట్రంలో 2029లో జరగనున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వచ్చి తీరుతుందని, అన్ని వర్గాల, మతాల ప్రజలు బిజెపికి అండగా ఉండాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామ చందర్ రావు అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడుగా నియామకమైన తర్వాత తొలిసారి చేపట్టిన సొంత జిల్లా సూర్యాపేట జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కోదాడ శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతం పైమమకారంతో బాధ్యత చేపట్టిన తొలి పర్యటన ఇదేనని పేర్కొన్నారు. ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణం జరిగిందన్నారు. ఇక రైల్వే వ్యవస్థరోల్ మోడల్‌గా రూపాంతరం చెందిందని, 4 వందేమాతరం రైళ్లు నడుస్తున్నాయన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని అయితే ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామన్నారు. 56 దేశాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత మన దేశానికి దక్కుతుందన్నారు. ప్రపంచ దేశాలలో మన దేశ ప్రతిష్ట పతాక స్థాయిలో ఉందని నాలుగుముస్లిం దేశాలలో మన ప్రధాని మోడీ అత్యున్నత పురస్కారం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో విమానాలు సబ్మెరిన్లు ఆయుధ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవటమే కాక ఇతర దేశాలకు సరఫరా చేసే స్థాయికి మన దేశం ఎరిగిందంటే అందుకు బిజెపి ప్రభుత్వమే కారణమన్నారు. ప్రపంచంలో నాలుగవ ఆర్థిక పరిపుష్టి గల దేశంగా ఎదిగింది అన్నారు. బిజెపి నేతృత్వంలో.. 2047 కల్లా భారతదేశ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి ఇప్పటివరకు తాను పార్టీ ఏ బాధ్యత అప్పగించినప్పటికీ నిబద్ధతగా పనిచేశానని, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటమే నాయకత్వ లక్షణం అన్నారు. దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం, వివాదాలు సృష్టించటం, దాడులు చేయటం కాదని, రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని పార్టీ తమకుఅదే నేర్పిందన్నారు. ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ శత్రువుల కారని వ్యక్తిగత దూషణ సరికాదన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటుతామన్నారు. ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని, ఈ అంశంపై ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. సమాజంలో జరుగుతున్న అంశాలలో సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంతో ఏది వాస్తవమో తెలుసుకునే పరిస్థితి లేదని, సామాజిక మాధ్యమాలు స్వీయ నియంత్రణ పాటించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని హితవు పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పాండురంగా రావు, కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రామచంద్రరావును పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ పార్టీ ఇంచార్జి కనకాల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు తో పాటు పట్టణంలోని ప్రముఖ వైద్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, జుట్టు కుండ సత్యనారాయణ, కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన నాగాచారి, డాక్టర్ రంగాచారి, డాక్టర్ రాఘవరావు, బొలిశెట్టి కృష్ణయ్య న్యాయ వాదులు, ఎస్ ఆర్ కె మూర్తి, మేకల వెంకట్రావు, పందిరి నాగిరెడ్డి, ఏం సైదేశ్వర రావు, చెన్నకేశవరావు, బిజెపి నాయకులు అక్కిరాజు యశ్వంత్, సాతులూరి హనుమంతరావు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

**సర్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానం**

కోదాడ నియోజకవర్గ సర్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావును మేళతాళాలతో స్వాగతం పలుకుతూ సంఘ కార్యాలయంలో బాధ్యులు శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న సంఘ భవన నిర్మాణానికి సహకరిస్తానని, బ్రాహ్మణులంతా బిజెపికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు తుంగతుర్తి శేషగిరిరావు, సింగయ్య, సుబ్రహ్మణ్య శర్మ నాగయ్య, ప్రసాదు,రామప్ప, సంగమేశ్వర ప్రసాద్ విద్యాసాగర్ రావు, కొమరగిరి రంగారావు, కొండపల్లి వాసు, మహంకాళి పండు, సంఘ నాయకులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామికి ఆకు పూజ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. ఈ ఆకు పూజలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 12,96,792.

# మునుగోడు నూతన మండల పంచాయతీ అధికారిగా మహమ్మద్ అథర్ పర్వేజ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలం నూతన మండల పంచాయతీ అధికారిగా మహమ్మద్ అథర్ పర్వేజ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న కె.స్వరూప రాణి డిప్యూటేషన్ పై కట్టంగూరు మండలానికి వెళ్ళారు. ప్రస్తుతం నకిరేకల్ మండలంలో పనిచేస్తున్న ఈయన డిప్యూటేషన్ పై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి సమస్యలను పరిష్కారానికి నేరుగా తనను కలవాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను మండల అభివృద్ధి అధికారి, కార్యాలయ సిబ్బంది పూల బొకే లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

## – కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని, వాళ్ళను మంచిగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, మైనార్టీ సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మహాత్మా జ్యోతిభా పూలే, కస్తూరిభా, గిరిజన సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాల్, స్పెషల్ ఆఫీసర్స్, కేర్ టేకర్ ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. హాస్టల్లో చదివే విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం హాస్టల్స్ లో చదివే విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిందని, రెసిడెన్షియల్ స్కూల్ మీద బాగా నమ్మకం పెరిగిందన్నారు. చదువుకోడానికి ఎంతో నమ్మకంతో సూదూర ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులకు హాస్టల్ పరిసర ప్రాంతాలు అలవాటు పడే వరకు విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్స్ శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థుల యొక్క మానసిక పరిస్థితులను తెలుసుకొని, అలాంటి పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తూ వారి పై శ్రద్ధ పెట్టి వారి బాగోగులు చూసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన చేయాలని తెలిపారు. మౌలిక వసతులు ఎప్పటికప్పుడు ఎలా ఉన్నాయో చూసుకోవాలి అన్నారు. చిన్న చిన్న రిపేర్ ఉంటే వెంటనే చేయించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే టీమ్స్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వంటశాలను ఎప్పుడు కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట చేసేటప్పుడు వంట మీద ఫోకస్ పెట్టి నాణ్యమైన సరుకులు మాత్రమే ఉపయోగించాలన్నారు. విద్యార్థుల వసతి గదులు, పడకలు, మూతశ్రాలలు, శౌచాలయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలన్నారు.. నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులు పౌష్టికాహారం అందించాలని, వంట చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు మాత్రమే వినియోగించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు వసతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాలను శుభ్రపరచాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఓలు, విద్యారాణి స్వప్న, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి శ్యామ్ సుందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, వివిధ హాస్టల్ ప్రిన్సిపల్స్, స్పెషల్ ఆఫీసర్స్, కేర్ టేకర్ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శేషమ్మ మరణించడం బాధాకరం

## – పందిరి నాగిరెడ్డి



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ వాసి అరె.శేషమ్మ, మంగళవారం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, శేషమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యంయస్ విద్యా సంస్థల సీఈవోయస్‌యస్ రావు, సిపియం గ్రామ శాఖ కార్యదర్శి సరికొండ నాగరాజు, చిలుకూరు మాజీ యంపిపి బజ్జూరి వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, శేశిరెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో ప్రముఖుల నకిలీ వీడియోలు..

## తక్కువ డబ్బు పెట్టుబడి రెట్టింపు లాభం అంటూ సైబర్ మోసగాళ్ళ కొత్త ఎత్తుగడలు :

## జిల్లా ఎస్పీ నరసింహ




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో ప్రముఖుల నకిలీ వీడియోస్ సృష్టించడంతో పాటు, తక్కువ డబ్బు పెట్టుబడి రెట్టింపు లాభం అంటూ సైబర్ మోసగాళ్ల కొత్త ఎత్తుగడలతో ప్రజలను మోసం చేస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ మోసగాళ్లు కనిపించరు, ఆశచూపి మీ డబ్బు దోచేస్తారని హెచ్చరించారు. ఎవరు ఉచితంగా లాటరీల ద్వారా గాని, ఎటువంటి అర్హత లేకున్నా వర్క్‌ఫ్రం హోమ్‌తో రోజుకు వందలు, వేలలో సంపాదించుకోవచ్చని ఇన్‌స్టా, ఫేస్‌బుక్ లాంటి తదితర ఆన్‌లైన్ యాప్‌లలో వచ్చే మోసపూరిత ప్రకటనలకు మోసపోవద్దన్నారు. వాట్సప్ కాల్స్ ద్వారా డిజిటల్ అరెస్టుల పేరుతో మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. డబ్బులు ఊరికేరావు అటువంటి మీ కష్టార్జిత డబ్బులను అపరిచితుల పాలు చేయవద్దన్నారు. ఎవ్వరూ ఎవరికి ఉచితంగా ఏది ఇవ్వరని గుర్తుంచుకోవాలన్నారు. కొంతమంది అత్యాశకు పోయి విలువైన డబ్బుతోపాటు, మానసిక, ఆర్థిక నష్టాలకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎవరూ సైబర్ మోసగాళ్ళ ఊచ్చులో పడవద్దని కోరారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో సిసిరోడ్డు నిర్మాణ పనులు

## – మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి మూడవ వార్డులో నాలుగు కోట్ల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు జరిగాయని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో ఏవిఎన్ అపార్టుమెంట్ వీధిలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో జరుగుతున్న సిసిరోడ్డు నిర్మాణ పనులను ఆయన పంచాయతీరాజ్ ఏఈ మౌనిక, మాజీ వార్డు మెంబర్ బంకా శ్రీనివాస్‌రెడ్డితో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని, మున్సిపాలిటి పరిధిలో 3వ వార్డు పట్టణానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న రోజుల్లో మంత్రి ఉత్తమ్ సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా మారబోతుందని తెలిపారు.

# పాఠశాలల అనుమతులు రద్దు చేస్తాం

## జిల్లా విద్యాశాఖాధికారి

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలను నడుపుటకు అనుమతులు తీసుకొని సి.బి.ఎస్.ఈ సిలబస్ బోదిస్తే అట్టి పాఠశాలల అనుమతులు రద్దు చేస్తామని జిల్లా విద్యాశాఖాధికారి కె అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి ఉన్న పాఠశాలల్లో కేవలం రాష్ట్రస్థాయి సిలబస్ మాత్రమే బోధించాలని, కేంద్ర ప్రభుత్వ అనుమతులు ఉన్న పాఠశాలల్లో సిబిఎస్ఇ సిలబస్ మాత్రమే బోధించాలని సూచించారు.

# మండల అధ్యక్షుడిగా కుంచం రాంబాబు



చివ్వెంల, మేజర్‌న్యూస్ : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిఎస్‌జెఏ) చివ్వెంల మండల అధ్యక్షుడిగా కుంచం రాంబాబును నియమించినట్లు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేషన్ నిబంధనల ప్రకారం కొనసాగుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రాంబాబు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు ఇచ్చిన యూనియన్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బుద్ధునితో నా ప్రయాణం నాటకం వీక్షణకు తరలివెళ్లిన బుద్ధవనం సిబ్బంది



నాగార్జునసాగర్ ,మేజర్‌న్యూస్ః అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా, పీపుల్స్ ఎడ్యుకేషన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న బుద్ధునితో నా ప్రయాణం అనే నాటకాన్ని వీక్షించడానికి మంగళవారం బుద్ధవనం సిబ్బంది తరలివెళ్లారు. తెలంగాణ ఆంధ్రాలో బుద్ధ ధర్మ ప్రయాణం అనే కార్యక్రమంలో భాగంగా జూలై 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలలోని ముఖ్య ప్రాంతాలలో బుద్ధినితో నా ప్రయాణం అనే నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు. తెలంగాణ టూరిజం బుద్ధవనం ప్రత్యేక అధికారి లక్ష్మయ్య సూచన మేరకు కార్యక్రమంలో పాల్గొనడానికి బుద్ధవనం అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో బయలుదేరారు. కార్యక్రమాన్ని బుద్ధవనం ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ శాసన పంచశీల జెండా ఊపి ప్రారంభించారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి



చివ్వెంల, మేజర్‌న్యూస్ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అద్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ కోరారు. ఫీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్ స్కాలర్‌షిప్ ఇవ్వాలని కోరుతూ విద్యార్థి జనసమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్‌మెంట్ రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తూ పరీక్షలకు అనుమతించం అంటూ బెదిరిస్తున్నారని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికై ఎన్నో పథకాలు చేపడుతున్న ముఖ్యమంత్రి ఫీజురియంబర్స్‌మెంట్ మీద దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొలగాని వేణుగౌడ్, మహేష్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ

## - మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట - దర్గా ఘాట్ రోడ్డుపై రాజకీయాలు వద్దు

## - ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్





**నల్గొండ జిల్లా బ్యూరో**

కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ అని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. బిజెపి మతతత్వ పార్టీ అని మైనార్టీల పై దాడులు చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. మతాల పేరుతో కులాల పేరుతో రెచ్చగొడుతుందని ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రజలు ఎవరు ఆ పార్టీని నమ్మడం లేదని ఎద్దేవ చేశారు. నల్లగొండ పట్టణంలోని దర్గా ఘాట్ రోడ్డుపై రాజకీయాలు చేయవద్దని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ పట్టణాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడం కోసం ఘాట్ రోడ్డుకు నిధులు మంజూరు చేయించాడని పేర్కొన్నారు. దీనిపై ఇతర పార్టీలు రాజకీయం చేయడం సరైన విధానం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేయడమే కాకుండా రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే సీనియర్ కాంగ్రెస్ నేత అయిన డాక్టర్ హఫీజ్ ఖాన్‌కు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు. గతంలో హైదరాబాదులో మత కల్లోహాలు జరిగితే నల్గొండలో కూడా జరిగేవి అని అన్నారు. కోమటిరెడ్డి మంత్రిగా అయిన తర్వాత నల్లగొండలో ప్రశాంత వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు శాంతితంగా ఉంటున్నారని తెలిపారు. ఈ మధ్య కొంత మంది మతం, కులం పేరుతో ప్రజల మధ్య గొడవలు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఏ సమస్య ఉన్న సామరస్యంగా పరిష్కరించుకొని ముందుకు పోవాలని అన్నారు. ఇప్పటికైనా ఘాట్ రోడ్డుపై అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ భావాలు కలిగిన పార్టీ అని, అందుకే ముస్లిం మైనార్టీలంతా మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారని తెలిపారు. విలేకరుల సమావేశం అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రత్యేక ఆహ్వానితులు మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమద్, ఇంతియాజ్ అలీ, ఆమేర్, ఇబ్రహీం, టీఎస్ మేసా అధ్యక్షులు డాక్టర్ ఏఏ ఖాన్, శ్రీనివాస్, భాస్కర్, కిన్నెర అంజి, పోలే జయకుమార్, గాలి నాగరాజు, గాలి రవి, పెరిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ రజక సంఘం ఆధ్వర్యంలో బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రజక సంఘం పెద్దలు బాసాని గిరి, నల్లగంతుల నాగభూషణం మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతున్నప్పటికీ నేటికీ అనేక గ్రామాల్లో పట్టణాలలో రజకులపై దాడులు, గ్రామబహిష్కరణలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలోని 17 రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రజకులపై దాడుల పరంపర కొనసాగిందని అన్నారు. వెనుకబడిన మా మా రజక వృత్తి చేసుకుంటూ హాస్పటల్, ప్రైవేటు స్కూల్స్, లాడ్జిలలో తమ యొక్క వృత్తి చేసుకుంటున్న తరుణంలో కార్పొరేట్ వ్యవస్థ ద్వారా మిషన్లో ద్వారా వృత్తి పోయే పరిస్థితి ఏర్పడింది అందుకు మిర్యాలగూడలో రజకులను ఆదు కోవాల్సిన బాధ్యత రజక పెద్దల పై ఉంది ఎక్కడ రజకు లకు అన్యాయం జరిగిన వారికి న్యాయం చేసేందుకు పోరాటం చేసేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీలకు, గ్రూపులకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాటాలు చేసి విజయం సాధించాలని కోరారు. రజక మహిళలు తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా, రజకుల సమస్యల పరిష్కారానికి ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అతి త్వరలోనే జిల్లాల్లోపర్యటించి రజకులు ఎదుర్కొన్న సమస్యలు తెలుసుకొని రజక సంఘం బలోపేతానికి కృషి చేయటం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణ కమిటీ రద్దు కావడంతో కొత్త కమిటీని ఎన్నుకోవటానికి అందరూ సహకరించి ఆగష్టు 5 సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని రజకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనా లని తెలియజేశారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి దుర్గయ్య, జంజరాల నాగరాజు, ఖమ్మంపాటీ సైదులు యాదగిరి, భీమరాజు, నారాయణ తుకారం, నేరెళ్ల శేఖర్, నగేష్, నేరెళ్ల రవి, రాములు, బిక్షం, రజక సోదరులు పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

## తాసిల్దార్ శ్రీనివాసులు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలను సందర్శించారు. స్టోర్ రూమును పరిశీలించారు. ప్రొవిజన్స్ ప్రకారం అమలు చేస్తున్నారా అని అక్కడున్న సిబ్బందిని ప్రశ్నించారు. అక్కడున్న ప్రిన్సిపాల్ స్వరూపరానికి పలు సూచనలు చేశారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# డిండి నూతన తహసీల్దార్‌గా శ్రీనివాస్ బాధ్యతలు

## అందరికి అన్ని వేలల అందుబాటులో వుంటా

## ఈ ప్రాంత వాసిగా అందరి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



డిండి, మేజర్‌న్యూస్ : డిండి నూతన తహసీల్దార్‌గా హన్మంతు శ్రీనివాస్ మంగళవారం బాద్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న అంబటి అంజనే యులు జిల్లా కలేక్టరేట్‌కు బదిలిపై వెల్లారు. నూతనంగా బాద్యలు తీసుకున్న శ్రీనివాస్ గతంలో ఇక్కడ ఆర్.ఐ.గా, సీనియర్ అస్టేంట్‌గా పనిచేసి డిప్యూటి తహసీల్దార్‌గా పదోన్నతిపై దేవరకొండకు వెల్లి, తిరిగి తహసీల్దార్‌గా రావడం జర్గింది. బాద్యతలు చేపట్టిన సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతు, గతంలో ఈ ప్రాంతంలో వివిద హోదాల్లో పనిచేసిన అనుభవం, ఈ ప్రాంత వాసుల పరిచాయాలు, దేవరకొండ ప్రాంతవాసిగా అన్ని సమస్యలపై అవగాహన వున్నందున, మండల ప్రజా ప్రతినిదుల, పెద్దల, పైఅధికారుల సూచనలు, సహాయ సహాకారాలతో మండల ప్రజల సమస్యల పరిస్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. మండల ప్రజలు తమతమ న్యాయపరమైన సమస్యల పరిస్కారం కోసం నేరుగా కార్యాలయంలో కల్వవచ్చని అన్నారు.

# దాతల సహకారంతో టై, బెల్టు, ఐడెంటి కార్డు, షూస్ పంపిణీ





చండూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బంగారుగడ్డ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఊట్కూరు సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా టై, బెల్టు, బ్యాడ్జ్, ఐడెంటి కార్డు, షూస్ పంపిణీ చేశారు. అనంతరం టై, బెల్టు, బ్యాడ్జ్, ఐడెంటి కార్డుల కొరకు బంగారుగడ్డ గ్రామస్తులు బాణాల యుగంధర్ రెడ్డి 12000 రూపాయలు, షూస్ కొరకు మరొక దాత పాఠశాల పూర్వ విద్యార్థి 12000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. అదేవిధంగా బంగారుగడ్డ ప్రాథమిక పాఠశాల ప్రైవేట్ పాఠశాల కంటే గొప్పగా నడుస్తుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, షూస్ అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బంగారుగడ్డ ప్రాథమిక పాఠశాల అన్ని వసతులతో కార్పొరేట్ పాఠశాల స్థాయిలో నడుస్తుందని ఇట్టి విషయాన్ని గమనించి తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఆర్.రమాదేవి, ఎన్.నాగమణి, వై.యాదగిరి, వి.పవన్ కుమార్ పాల్గొన్నారు.